క్లుప్తంగా

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి

బీజేపీ నాయకుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి

చేవెళ్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి పిల్లల కంటే ఎక్కువ ఉంటే అనర్హులనే నిబంధనను ఎత్తివేయాలని బీజేపీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇద్దరి పిల్లల కంటే ఎక్కువ నిబంధన కేవలం స్థానిక సంస్థలకే వర్తింపజేయడం సరి కాదన్నారు. పూర్తిగా తొలగించాలని లేదంటే అన్ని ఎన్నికలకు ఇదే నిబంధన కొసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నిబంధనను తొలగిస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఎన్నికలకు వెళ్లడంతో ఆశావహులు రాజకీయ నాయకులుగా ఎదగలేక పోతున్నారన్నారు. ఈ నిబంధన ఇప్పటికే పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ తొలగించిందని.. తెలంగాణలోనూ ఎత్తివేయాలని కదోరారు.

పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు

బీజేపీలో పార్టీ పటిష్టతకు పనిచేసే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వైభవ్‌రెడ్డి అన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డిపల్లికి చెందిన గణేశ్ కుండేను సోమవారం పార్టీ శ్రేణులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ తెలంగాణలో యువతకు రాజకీయంగా పెద్దపీట వేస్తోందని.. అందుకే యువత అంతా పార్టీలో చేరేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎస్. ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు ఎ. అనంత్‌రెడ్డి, చేవెళ్ల ప్రాంత నాయకులు తదితరులు ఉన్నారు.

రైతుల అభివృద్ధే లక్ష్యం

డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్



మాట్లాడుతున్న బక్కన్నయాదవ్

షాద్‌నగర్‌రూరల్: రైతులకు రుణాలను అందించి వారిని అభివృద్ధి చేయడమే ప్రాథమిక సహకార సంఘం ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్నయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అర్ధ వార్షిక సమావేశం(మహా జనసభ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో పంట రుణాలకే పరిమితమైన పీఏసీఎస్ సంఘం వ్యవసాయేతర రుణాలను అందిస్తూ సభ్యుల మన్ననలను అందుకుంటుందని అన్నారు. గత మూడేళ్లలో రూ.3 కోట్ల వ్యాపారంతో ఉన్న సంఘం ప్రస్తుతం రూ.18.50 కోట్లకు విస్తరించిందన్నారు. పాలక వర్గం సభ్యులు, సిబ్బంది అంకితభావంతో పని చేయడం, బ్రాంచ్ మేనేజర్ సహాయ సహకారంతోనే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చల్లా పాండురంగారెడ్డి, సీఈఓ రఘునందన్, డైరెక్టర్లు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

చందనవెల్లి మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి



శ్రీలత అంజిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

షాబాద్: ఉద్యోగులు అంకితభావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని చందనవెల్లి మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు చేవెళ్ల స్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చందనవెల్లి అంగన్‌వాడీ టీచర్ కొలన్ శ్రీలత వాలంటరీ రిటర్మెంట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి శ్రీలత అంజిరెడ్డి దంపతులను ప్రభాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రామస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శంకర్‌పల్లి: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోకిలలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆర్‌సీస్ నెస్ట్'ప్రీ స్కూల్, లెర్నింగ్ సెంటర్‌ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేయాలని, అదే విధంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఎంఈఓ అక్బర్, ప్రిన్సిపాల్ స్వప్న, వీఆర్‌ఓ సంఘం మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, దయానంద్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇక సమరమే..!

- నియోజకవర్గంలో రెండో విడత ఎన్నికలు
- అక్టోబర్ 27న పోలింగ్
- చకచకా ఏర్పాట్లు
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్ల కోసం నేతల ఆరాటం



శిక్షణ తరగతులకు హాజరైన ఎన్నికల సిబ్బంది

షాద్‌నగర్: పల్లెల్లో బతుకమ్మ, దసరా పండగలతో పాటు స్థానిక సంస్థల ఎన్నిక సందడి నెలకొంది. రిజర్వేషన్లు ప్రకనతో ఎన్నికల్లో గెలుపు గుర్రాలను ఎంపిక చేసే ప్రక్రియను నేతలు ప్రారంభించారు. ఇందుకు అన్ని పార్టీల నేతలు ఆశావహులను ఒడగట్టే ప్రయత్నం ముమ్మరం చేశారు. ఎన్నికల నగారా మోగడంతో బరిలో దింపే నేతల ఎంపిక కోసం నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. గ్రామస్థాయి నేతలతో జోరుగా చర్చలు జరుపుతున్నారు. మరో వైపు ఎన్నికల నిర్వాహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బందిని ఎంపిక చేయడంతో పాటుగా వారికి శిక్షణ తరగతులను సైతం నిర్వహించారు.

రెండో విడతలో ఎన్నికలు

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. డివిజన్‌లో రెండవ విడుతలో అక్టోబర్ 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 13న నామినేషన్ల దాఖలు, 16న నామినేషన్ల పరిశీలన, 17న అభ్యంతరాల స్వీకరణ, 18న నామినేషన్ల ఉపసంహరణ, 19న పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటించనున్నారు. అక్టోబర్ 27 పోలింగ్, అదే రోజు ఓట్లను లెక్కించనున్నారు.

ఒక్క ఛాన్స్ ప్లీజ్

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీల ప్రాతిపదికన జరుగుతాయి. దీంతో అన్ని పార్టీల నాయకులు బలమైన నాయకుల కోసం అన్వేషిస్తున్నారు. ప్రజాదరణ, ధన బలం, నేతల మద్దతు ఉన్న అభ్యర్థుల వేట కొనసాగిస్తున్నారు. టికెట్ ఆశిస్తున్న నేతలు పార్టీ ముఖ్య నేతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఆశావహులు ఎంపీటీసీ స్థానం పరిధిలో ముఖ్య నాయకులను తమ వైపు తిప్పుకునేందుకు యత్నిస్తున్నారు. తమ బల నిరూపణకు నేతలు నానా తంటాలు పడుతున్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ సిబ్బందికి ఉన్నతాధికారులు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. పోలింగ్ అధికారుల విధులు, అధికారాల గురించి శిక్షకులు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయడంతో పాటుగా పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, పోలింగ్ నిర్వాహణకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు.

నియోజకవర్గంలో ఎంపీటీసీ స్థానాలు

మండలం	స్థానాలు
కొత్తూరు	6
నందిగామ	9
కొందుర్గు	8
జిల్లేడు చౌదరిగూడ	9
కేశంపేట	12
ఫరూఖ్‌నగర్	17

ఇదీ ఓటర్ల జాబితా

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు
కొందుర్గు	11,680	11,979	-
జిల్లేడు చౌదరిగూడ	13,020	12,845	4
కేశంపేట	18,316	18,631	-
కొత్తూరు	84,54	8,358	-
నందిగామ	13,732	13,826	3
ఫరూఖ్‌నగర్	25,396	25,704	4

ఏర్పాట్లు చేస్తున్నాం



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాం. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటుగా కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నాం. – బన్సీలాల్, ఎంపీడీఓ, ఫరూఖ్‌నగర్

సద్దుల సంబురం



చేవెళ్ల: మున్సిపల్ కార్యాలయం వద్ద వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెంకటేశం, సిబ్బంది



చేవెళ్ల: రంగురంగుల బతుకమ్మలతో మహిళలు



షాబాద్: ముద్దెంగూడ దుర్గామాత పూజలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

సోమవారం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఊరు, వాడా పూల వనాలయ్యాయి. నూతన వస్త్రాలు ధరించిన మహిళలు అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక్క చోట చేర్చి ఆడిపాడారు. అనంతరం గంగ ఒడికి గౌరమ్మ చేర్చారు.

– చేవెళ్ల, షాద్‌నగర్ జోన్ బృందం



మొయినాబాద్: బతుకమ్మలతో యువతులు



కేశంపేట: బతుకమ్మ వేడుకల్లో మహిళలు



షాబాద్: మద్దూర్ గ్రామంలో..



శంకర్‌పల్లి: ఏఎంసీ చైర్‌పర్సన్ గోవిందమ్మ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



షాద్‌నగర్: కోటమైసమ్మ ఆలయంలో పూజలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

హైటెన్షన్ లైన్ మార్చండి

కడ్తాల్: వ్యవసాయ పొలాల మీదుగా తీస్తున్న 765కేవీ హైటెన్షన్ సోలార్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ బాధిత రైతులు చేస్తున్న దీక్ష సోమవారానికి 22వ రోజుకు చేరుకుంది. దీక్షకు బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ సంఘీభావం తెలిపారు. ఇందులో సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, పాండు లక్ష్మణ్, గోరటి కృష్ణ, రాములుయాదవ్, రాజేందర్, పర్వత్‌కుమార్, పెంటారెడ్డి, జంగయ్యయాదవ్, వెంకట్‌రాములుగౌడ్ ఉన్నారు

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

పీఓ, ఏపీఓ, ఓపీఓలకు ఒక రోజు శిక్షణ

చేవెళ్ల: స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని చేవెళ్ల ఎంపీడీఓ హిమబిందు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మండల పరిషత్, పంచాయతీల ఎన్నికలకు సంబంధించి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ నిబంధనలు వివరించారు. మండలంలోని పది ఎంపీటీసీ స్థానాలకు, ఓ జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికల నిర్వాహణకు 63 పోలింగ్‌స్టేషన్‌లు ఉన్నట్లు చెప్పారు. 25 గ్రామ పంచాయతీలకు 218 పోలింగ్‌స్టేషన్‌లు ఉన్నాయన్నారు. మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లను గుర్తించామని గతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పోలింగ్ స్టేషన్‌లు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విఠలేశ్వర్‌జీ, ఎంఈఓ పురన్‌దాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ బన్సీలాల్

పకడ్బందీగా చర్యలు

షాబాద్: స్థానిక సంస్థల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ అపర్ణ అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు–2025కి సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, ప్రిసైడింగ్ అధికారులు శ్యామ్‌సుందర్, బసప్ప, దేవిద్‌రెడ్డి, సిబ్బంది, తదితరులున్నారు.

సమన్వయంతో పనిచేయాలి

షాద్‌నగర్‌రూరల్: ఉన్నతాధికారుల ఆదేశానుసారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీడీఓ బన్సీలాల్ సూచించారు. సోమవారం పట్టణంలోని ఠాగూర్ పాఠశాల ఆడిటోరియంలో ఎంపీడీఓ బన్సీలాల్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పీఓ, ఏపీఓ, ఓపీఓలకు ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి పరిశీలనపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ ఇమ్మాన్యుయల్ శిక్షణ ఇచ్చారు. అనంతరం ఎంపీడీఓ బన్సీలాల్ మాట్లాడుతూ.. పోలింగ్ అధికారులు ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికలకు ముందు సంబంధిత అధికారులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్, పోలింగ్ సామగ్రిని పరిశీలించాలని అన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల సీలింగ్ చేయడంతో పాటుగా ఓటింగ్ జరిగిన సంఖ్య, బ్యాలెట్ పేపర్ సంఖ్యను సరి చూసుకోవాలన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తి అయిన తరువాత అదేరోజు మధ్యాహ్నం 2గంటల తరువాత ఓట్ల లెక్కింపు చేపట్టాలని సూచించారు. ముందుగా వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు, సర్పంచ్ ఓట్ల లెక్కింపుతో పాటుగా ఉపసర్పంచ్ ఎన్నికను పూర్తి చేయాలని అన్నారు. ఎంపీటీసీ ఎన్నికలు ఉదయం 7గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎంపీటీసీ ఎన్నికలు ముగిసిన తరువాత ఎన్నికల అధికారులు సూచించిన స్ట్రాంగ్ రూంకు బ్యాలెట్ బాక్సులను తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జయంత్‌రెడ్డి, ఎంఈఓ మనోహర్, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

మొయినాబాద్‌రూరల్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారి నర్సింలు అన్నారు. మండల రైతు వేదికలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఉపాధ్యాయులకు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింలు పాల్గొని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య, ఎంఈఓ మల్లయ్య, ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రేబిస్‌తో ప్రాణాలకే ప్రమాదం

మండల పశువైద్యాధికారి అహ్మద్

మొయినాబాద్: రేబిస్ వ్యాధి భయంకరమైనదని.. ఇది కుక్కలు, పిల్లులు వంటి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుక్కలు, పిల్లులు, ఇతర జంతువులు కాటుకు గురైనప్పుడు వెంటనే గాయాన్ని 15 నిమిషాల పాటు సబ్బుతో కడగాలన్నారు. సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంధ్య, ఎంఈఓ మల్లయ్య, ఎంపీఓ వెంకటేశ్వరరెడ్డి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు తారుమారు

- గిరిజనులకే జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల కేటాయింపు
- నిరాశలో ఆశావహులు

ఓటర్ల వివరాలు

గ్రామ పంచాయతీలు	12
అనుబంధ గ్రామాలు	09
మొత్తం ఓటర్లు	16,813
పురుషులు	8,454
మహిళలు	8,358
ఇతరులు	01
ఎంపీటీసీ స్థానాలు	06
జెడ్పీటీసీ స్థానాలు	01
పంచాయతీ వార్డులు	110
పోలింగ్ కేంద్రాలు	110

నందిగామ ఎంపీటీసీల రిజర్వేషన్

ఎంపీటీసీ స్థానం	రిజర్వేషన్
నందిగామ-1	ఎస్సీ
రంగాపూర్, మేకగూడ	బీసీ మహిళ
చేగూరు, వీర్లపల్లి	బీసీ జనరల్
నందిగామ-2, మామిడిపల్లి	జనరల్ మహిళ
నందిగామ-3, నర్సప్పగూడ	జనరల్



ఎంపీడీఓ కార్యాలయం కొత్తూరు

కొత్తూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరిన పలువురు ఆశావహులకు ఇటీవల వెలువడిన రిజర్వేషన్లు తీవ్ర నిరాశను కలిగిస్తున్నా యి. ఎన్నికల బరిలో ఉండి జెడ్పీటీసీ లేదా ఎంపీపీ పదవి చేపట్టాలని మండలానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు కొన్ని నెలలుగా పథకరచన చేసుకున్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండేందుకు తమ కేడర్‌తో సమావేశాలు, సందర్భాలను బట్టి విందులు ఏర్పాటు చేసుకున్నా రు. కాగా తాజా వెలువడిన రిజర్వేషన్లలో మార్పులుండడంతో నాయకులు ఆలోచనలో పడ్డారు.

మున్సిపాలిటీగా మారడంతో..

కొత్తూరు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు మండలంలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మేజర్ పంచాయతీ అయిన కొత్తూరు మున్సిపాలిటీగా రూపాంతరం చెందడంతో మిగిలిన పంచాయతీల్లో బీసీ ఓటర్ల సంఖ్య తగ్గింది. దీంతో ఎన్నికల నిబంధనలు, అధికారుల లెక్కల మేరకు ఎంపీపీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లలో మా ర్పు వచ్చినట్లు స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి. గత ఎన్నికల్లో జెడ్పీటీసీ బీసీ జనరల్, ఎంపీపీ జనరల్‌గా రిజర్వేషన్లు ఉన్నాయి. ప్రస్తుతం అధికారికంగా వెలుడిన జాబితాలో జెడ్పీటీసీ ఎస్టీ జనరల్, ఎంపీపీ ఎస్టీ మహిళకు కేటాయించారు.

ఎంపీపీ జనరల్..

నందిగామ: నందిగామ మండలంలో రిజర్వేషన్లను అధికారికంగా ఖరారు చేసినట్లు ఎంపీడీఓ సుమతి తెలిపారు. మండలంలో 19 పంచాయతీలు, 9 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 27,561 మంది ఓటర్లు ఉన్నారు. నందిగామ ఎంపీపీ స్థానం జనరల్ స్థానానికి, జెడ్పీటీసీని జనరల్ మహిళకు కేటాయించారు. అదే విధంగా 19 గ్రామాలకు సంబంధించి సర్పంచ్ స్థానాలకు సైతం రిజర్వేషన్లను ఖారారు చేసినట్లు ఆమె తెలిపారు.

నందిగామలో సర్పంచ్‌ల రిజర్వేషన్

సర్పంచ్	రిజర్వేషన్
నందిగామ, అప్పారెడ్డిగూడ	ఎస్సీ జనరల్
అంతిరెడ్డిగూడ, చేగూరు, తాళ్లగూడ, వీర్లపల్లి	బీసీ జనరల్
బండోనిగూడ, నర్సప్పగూడ, రంగాపూర్	జనరల్ మహిళ
బుగ్గోనిగూడ,కన్హా, మామిడిపల్లి, వెంకమ్మగూడ	జనరల్
చాకలిదానిగుట్ట తండా	ఎస్టీ జనరల్
ఈదులపల్లి, మేకగూడ, మోత్కులగూడ, శ్రీనివాసులుగూడ	బీసీ మహిళ
మొదళ్లగూడ	ఎస్సీ మహిళ

కొత్తూరు మండలంలో రిజర్వేషన్లు

గ్రామం	ఎంపీటీసీ	సర్పంచ్
గూడూరు	బీసీ మహిళ	బీసీ మహిళ
ఇన్ముల్‌నర్వ	బీసీ జనరల్	బీసీ జనరల్
కొడిచర్ల	ఎస్‌టీ జనరల్	ఎస్సీ మహిళ
కొడిచర్లతాండ	-	ఎస్‌టీ మహిళ
మక్తగూడ	-	బీసీ మహిళ
మల్లాపూర్‌తండా	-	ఎస్‌టీ మహిళ
మల్లాపూర్	-	జనరల్ మహిళ
పెంజర్ల	బీసీ జనరల్	ఎస్సీ జనరల్
ఎస్బీపల్లి	-	ఓసీ జనరల్
సిద్ధాపూర్	ఓసీ జనరల్	ఎస్‌టీ జనరల్
తీగాపూర్	ఎస్సీ జనరల్	బీసీ జనరల్
వైఎం తండా	-	ఎస్‌టీ జనరల్